## For us, August 15 holds a special significance…

by Narendra Modi 14. August 2009 21:12

మిత్రులారా,

ఆగష్టు నెల మొత్తం మీద విప్లవమాసం.
ఆగష్టు నెల పండుగల, జాతర్ల, విందుల నెల.

కానీ……

మనకి ఆగష్టు 15 ఇంకా అనేక కారణాలవల్ల చాలా ప్రాముఖ్యాన్ని కలిగి ఉంటుంది.
అనేక సంవత్సరాల బానిసత్వపు శృంఖలాలని ఛేదించుకొని, మన దేశం స్వాతంత్ర్యం పొందింది.

మన స్వాతంత్ర్యం వల్ల మనందరం ఆనందానుభూతిని పొందుతాం. ఈరోజు మీరు, నేను మన భావాలని స్వేచ్ఛగా పంచుకుంటున్నామంటే అది మన స్వాతంత్ర్యం వల్లనే.
మనకి స్వాతంత్ర్యాన్ని సాధించిన వారికందరికీ అభివందనం చేయడానికి ఇదో అవకాశం.
మిత్రులారా, ఈరోజు మీతో ఒక అనుభవాన్ని పంచుకుందామనుకుంటున్నాను. అది నన్ను బాగా కదిలించిన ఒక సంఘటన.
స్వాతంత్ర్యం వచ్చాకా, శ్రీనగర్‌లో మువ్వన్నెల జండాని ఎగరేయడం అంటే, స్వతంత్రభారతంలో చావుని ఎదుర్కోవడమే అనే పరిస్థితిని మన శత్రువులు కలిగించారు.
పట్టపగలు ఉగ్రవాదులు, వేర్పాటువాదులు శ్రీనగర్‌లోని లాల్ చౌక్‌లో మువ్వన్నెలజండాని తగలపెట్టేవారు…..
త్రివర్ణపతాకని కాలికింద వేసి, తొక్కేవారు…..

అలాంటి ప్రతిసంఘటన లక్షలాది భారతీయుల విశ్వాసాన్ని నమ్మకాన్ని పెద్ద దెబ్బ కొట్టేది.
1991-92లో అలాంటి భయంకరమైన రోజుల్లో, భారతీయ జనతా పార్టీ, పార్టీ అధ్యక్షులు డా. మురళీ మనోహార్ జోషి నేతృత్వంలో శ్రీనగర్‌లోని లాల్ చౌక్‌లో త్రివర్ణపతాకని ఎగురవేయాలని నిశ్చయించుకుంది.

ఆ చారిత్రికసంఘటనకి నిర్ణయించబడిన తేదీ జనవరి 26, 1992.అందుకోసమని, కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు, దేశం మొత్తాన్ని చుట్టుతూ, త్రివర్ణపతాకని మోస్తూ, 'ఏకతా యాత్ర' ప్రారంభించబడింది.అదృష్టంకొద్దీ, ఈ పనిని విజయవంతం చేసే బాధ్యతని భాజపా నా మీద పెట్టింది. ఈ 'ఏకతా యాత్ర'లో ఒక సంఘటన ప్రత్యేకంగా నన్ను బాగా కదిలించింది.
తమిళనాడులో 'ఏకతా యాత్ర' గురించి రథం మీద వెడుతున్నాం. పొలంలో పనిచేసుకుంటున్న ఒక పేదరైతు ఒంటి మీద కేవలం లుంగీతో మావైపు పరుగెత్తుకు వచ్చాడు. అతను మా యాత్రని మధ్యలో ఆపేసే ప్రయత్నంలో రోడ్డుమీద చాలా పట్టుదలతో నిలుచున్నాడు.
మా రథం ఆగినప్పుడు…….

మా యాత్ర ఆగిపోయింది.

Copyright © 2009 NarendraModi.com

కళ్లల్లో మెరుపుతో అతను మా దగ్గరకి వచ్చి నాకు 11 రూ. లు ఇచ్చాడు. రథానికి మొక్కి, మా ప్రయత్నాన్ని అభినందిస్తున్నట్టు చూశాడు. అప్పుడు అతను తమిళంలో ఏదో అన్నాడు. దాన్ని మా తమిళనాయకుడు తర్వాత వివరించాడు. అతని మాటల సారాంశం ఏమిటంటే, నేను శ్రీనగర్‌లోని లాల్ చౌక్ కి రాలేను, కాని నా తరఫున మీరు జండా ఎగురవేయండి అని.
ఆరోజు, ఆ పేదరైతు హావభావాలలో భారతస్వాతంత్ర్యపు అద్భుతమైన భవిష్యత్తుని నేను దర్శించాను.

మిత్రులారా, శ్రీనగర్‌లోని లాల్ చౌక్‌లో ఉగ్రవాదుల శత్రుత్వపు పేలుళ్లమధ్య త్రివర్ణపతాకని ఎగురవేస్తున్నప్పుడు నేను ఎంత సంతోషం పొందానో, నా మనస్సు ఎంత గర్వంతో నిండిందో. ఆ పేదరైతుయొక్క అత్యంతదేశభక్తిని చూసినప్పుడు అదేవిధంగా అలాగే పొందాను.

మీ అందరికీ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.
మీ



Copyright © 2009 NarendraModi.com